


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

సోమవారం,
నవంబరు 3, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## మన అమ్మాయిలు అదుర్స్

**తొలిసారి వన్డే కప్‌ను**
**కైవసం చేసుకున్న భారత మహిళలు**

- ఫైనల్లో సఫారీ జట్టుపై 52 పరుగుల తేడాతో గెలుపు ఘంటిక
- షఫాలీ ధాటికి, దీప్తి చతురతకు ప్రత్యర్థి లొంగిపోయింది
- హర్మన్‌ప్రీత్ నేతృత్వంలో చరిత్ర సృష్టించిన నీలి బృందం
- శ్రీచరణి స్పిన్, స్మృతి దూకుడు - విజయానికి బలం






## ప్రైవేట్ కాలేజీల బంద్

- బకాయిలు విడుదలయ్యే దాకా కొనసాగింపు
- ప్రభుత్వం విడుదల చేయని ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులపై యాజమాన్యాల ఆందోళన
- చెల్లింపులు జరిగే వరకు తరగతులు నిర్వహించబోమని స్పష్టం



## మజ్లిస్‌కు తవంచిన సీఎం రేవంత్

- కేవలం ఓటు లెక్కల కోసమే అజహరుద్దీన్‌కు మంత్రి పదవి
- కాంగ్రెస్ పథకాలకు నిధులన్నీ కేంద్రానివే
- ప్రజలు రేవంత్ పాలనతో విసిగిపోయారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## జూబ్లీహిల్స్ మనదే!

- "డూ ఆర్ డైగా తీసుకోండి"
- "ఈ ఫలితంతో మన భవిష్యత్తు ముడిపడి ఉంది"
- మంత్రులకు రేవంత్ ఆదేశం
- బూత్ స్థాయిలో మేనేజ్‌మెంట్ పకడ్బందీగా చేయాలి
- ప్రతిపక్ష ఆరోపణలకు వెంటనే కౌంటర్ ఇవ్వాలని సూచన
- సోషల్ మీడియా పర్యవేక్షణ కూడా మంత్రులే చేయాలి



హైదరాబాద్, నవంబర్ 3: జూబ్లీహిల్స్ ఉపఎన్నికను తేలికగా తీసుకోకూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రు లకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఈ ఎన్నిక ఫలితం తమ తోపాటు మొత్తం ప్రభుత్వ భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. విజయం ఖాయమని అనుకుని నిర్లక్ష్యం చూపరాదని, ప్రతి మంత్రి దీన్ని తన సొంత పోరుగా భావించాలని సూచించారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో లంచ్ మీటింగ్‌లో సీఎం రేవంత్ మంత్రులతో సమావేశమయ్యారు. దాదాపు గంటన్నర పాటు జూబ్లీహిల్స్ ప్రచార ప్రణాళిక, గ్రౌండ్ ఫీడ్‌బ్యాక్, ప్రతిపక్ష ఆరోపణలకు స్పందన వంటి అంశాలపై సమీక్ష జరిగింది.

**"ఫలితం ప్రభుత్వ ఇమేజ్‌ని నిర్ణయిస్తుంది"**

"ఈ ఎన్నిక నా వ్యక్తిగత గౌరవం కాదండి ం మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టకు సంబంధించినది. గెలిస్తే మనం ప్రజల్లో నమ్మకం తెచ్చుకుంటాం, ఓడితే వ్యవస్థ మొత్తానికీ నష్టం. కాబట్టి డూ ఆర్ డైగా తీసుకుని కష్టపడండి. ఇది మీ సొంత ఎన్నిక అనుకుని, మంచి మెజార్టీతో గెలవాలి," అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

**బూత్ స్థాయిలో పటిష్ఠ మేనేజ్‌మెంట్**

ప్రతి డివిజన్, బస్తీ, బూత్ స్థాయిలో సమన్వయం

(మిగతా 2వ పేజీలో)



## పేదల ఇళ్లు నేలమట్టం.. పెద్దల అక్రమాలకు రక్షణ?

- రేవంత్ సర్కారు రెండు సంవత్సరాల్లో ఇటుక కూడా పెట్టలేదు… కూల్చడమే తెలుసు": కేటీఆర్
- పెద్దల ఇళ్లు చెరువుల్లోనూ నిలిచిపోయాయి, పేదల గూళ్లు మాత్రం బుల్డోజర్ల కింద
- బాధితులతో కలిసి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



## 'ఆపరేషన్ సిందూర్‌తో కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీకి నిద్ర కరువైంది'

## మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి

- బీఆర్ఎస్ ఆఫీస్‌లో ఫర్నీచర్ దహనం, ఫ్లెక్సీల చింపివేత
- ఇరు పార్టీల కార్యకర్తల ఘర్షణతో పలువురికి గాయాలు
- పట్టణంలో ఆందోళనకర పరిస్థితులు, 144 సెక్షన్ అమలు
- "ఇది సిగ్గుమాలిన చర్య : మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు
- మా ఆస్తి తిరిగి దక్కించుకున్నాం :ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





## ఇది పౌరుల హక్కులపై దాడే..

**ఇది పౌరుల హక్కులపై దాడే..**

**'సర్'కు వ్యతిరేకంగా స్టాలిన్ ప్రభుత్వం తీర్మానం**

చెన్నై: కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) చేపట్టడం 'పౌరుల హక్కులపై దాడి' అని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించింది. ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో ఆదివారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేస్తూ 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాతే రాష్ట్రంలో సర్‌ను చేపట్టాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసింది.

## రాజ్యాంగ సవరణ చేయాల్సిందే

- బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం మరిన్ని పోరాటాలు
- గల్లీ నుంచి ఢిల్లీ వరకు అందరినీ ఏకం చేసి పోరాడుదాం..
- బీసీ జేసీ సమావేశంలో అఖిలపక్షం, కుల సంఘాల నిర్ణయం
- 6 నుంచి వరుస పోరాటాలతో కేంద్రంపై ఒత్తిడి
- జనవరి 4వ వారంలో హైదరాబాద్‌లో బహిరంగ సభ

# ఉద్యోగ విరమణ పొందిన బోయిని శంకరయ్యకు అధికారుల ఘన సన్మానం

## విశ్వసనీయ సేవలు అందించిన బోయిని శంకరయ్య: డీఎస్ఓ రోజా



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బోయిని శంకరయ్య 1984 లో పౌర సరఫరాల సంస్థలో వాచ్ మెన్ గా ఉద్యోగంలో చేరి 1984 నుంచి 1995 వరకు హైదరాబాద్ లో సేవలందించి, వరంగల్ జిల్లాలో 1995- నుంచి 2000 సంవత్సరం వరకు 5 సంవత్సరాలు సేవలందించి, 2000 సంవత్సరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 25 సంవత్సరాలుగా పౌర సరఫరాల సంస్థలో సేవలందించి, 31 -10-



2025 లో ఉద్యోగ విరమణ పొందిన బోయిని శంకరయ్య కు అధికారుల సన్మానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బోయిని శంకరయ్య ఉద్యోగ విరమణ పొందిన సమయంలో కూడా అతనికి ఇంకా 300 సెలవులు ఉన్నాయని తాను ఉద్యోగరీత్యా ఎంత నిబద్ధతతో, బాధ్యతతో ఉద్యోగం చేయడం బోయిని శంకరయ్యకే సాధ్యమని అన్నారు, పౌర సరఫరాల సంస్థ లో తను చేసిన సేవలకు జిల్లా కలెక్టర్ చే ప్రశంసలు పొందాడని అన్నారు, పౌరసరఫరాల సంస్థలో బోయిన శంకరయ్య సేవలు మరువలేమని అన్నారు, ఉద్యోగ విరమణ చేస్తున్న బోయిని శంకరయ్య ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు, ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న డీ.ఎస్.ఓ రోజా, డి.ఎం హరికృష్ణ, ఏ. ఎం ఆంజనేయులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి

- బీఆర్ఎస్ ఆఫీస్‌లో ఫర్నీచర్ దహనం, ఫ్లెక్సీల చింపివేత
- ఇరు పార్టీల కార్యకర్తల ఘర్షణతో పలువురికి గాయాలు
- పట్టణంలో ఆందోళనకర పరిస్థితులు, 144 సెక్షన్ అమలు
- "ఇది సిగ్గుమాలిన చర్య : మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు
- మా ఆస్తి తిరిగి దక్కించుకున్నాం :ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూర్: మణుగూర్‌లో రాజకీయ ఉద్రిక్తతలు మళ్లీ చెలరేగాయి. ఒకప్పటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా ఉన్న భవనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం దాడి చేశారు. ఈ ఘటనలో పట్టణ వాతావరణం ఉద్రిక్తంగా మారి, పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. పురాతనంగా "ఇందిరమ్మ భవన్"గా పేరుగాంచిన ఈ భవనం, రేగా కాంతారావు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత "తెలంగాణ భవన్"గా మార్చబడి, గులాబీ రంగులో రంగరించబడింది. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నిర్ణయాన్ని అప్పటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఆ స్థలాన్ని తిరిగి తీసుకోవాలని ప్రయత్నాలు కొనసాగించారు. ఆదివారం వందలాది మంది పార్టీ అనుచరులు ర్యాలీగా బయలుదేరి భవనం వద్దకు చేరుకున్నారు. ఫ్లెక్సీలను చింపివేసి, లోపలున్న కుర్చీలు, ఫర్నీచర్‌ను బయటకు తీసి తగులబెట్టారు. "ఇందిరమ్మ భవన్" బోర్డును తిరిగి ఏర్పాటు చేశారు. ఈ సమయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగి, కొందరు గాయపడ్డారు. మంటలు వ్యాపించడంతో ప్రాంత ప్రజల్లో భయాందోళన నెలకొంది. అగ్నిమాపక సిబ్బంది సమయానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. డీఎస్పీ వంగార వీరేందర్‌రెడ్డి నేతృత్వంలో పోలీసులు పరిస్థితిని నియంత్రించారు.

### రాజకీయ ప్రతిస్పందనలు

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఈ దాడిని "సిగ్గుచేటైన చర్య"గా పేర్కొన్నారు. శాంతి భద్రతలు దెబ్బతీసే ప్రయత్నంగా దీన్ని అభివర్ణించారు. ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాత్రం "మేము కాంగ్రెస్ ఆస్తిని తిరిగి సాధించుకున్నాం" అని ప్రకటించారు. 2019లో కాంగ్రెస్ తరఫున గెలిచిన రేగా కాంతారావు తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. అదే స్థావరాన్ని పార్టీ కార్యాలయంగా ఉపయోగించుకోవడంతో వివాదం ముదిరింది. 2023 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలవ్వగా, కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు విజయం సాధించారు. అప్పటి నుంచే భవనం యాజమాన్యం పై చిచ్చు చెలరేగింది.

## బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ తప్పనిసరి

**పార్లమెంట్ సమావేశాల లోపే నిర్ణయం తీసుకోవాలంటూ అఖిలపక్ష డిమాండ్**

**బీసీల హక్కుల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటానికి పిలుపు**

**రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తరించే బీసీ జేఏసీ నిర్ణయం**

**జనవరి నాలుగో వారంలో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ**



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఈ నెల 20వ తేదీ నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే రాజ్యాంగ సవరణ చేయాలని అఖిలపక్ష నాయకులు, కుల సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. అలా జరగకపోతే గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీవ్ర ఉద్యమం ప్రారంభించనున్నామని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని కళింగ కల్చరల్ సెంటర్‌లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి బీసీ జేఏసీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 'బీసీ రిజర్వేషన్ల పెంపు – భవిష్యత్ కార్యాచరణ' అనే అంశంపై జరిగిన ఈ సమావేశానికి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్, కో చైర్మన్ దాసు సురేష్, కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ సమన్వయం వహించారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో రిజర్వేషన్ లేని వర్గం అంటూ ఏదీ లేదు. కానీ రిజర్వేషన్లు ఉన్న వర్గాల మధ్యనే బీసీలకు అన్యాయం జరుగుతోంది. ఇక మోసపోయిన బీసీలు ఐక్యంగా నిలబడి తగిన సమాధానం చెప్పే సమయం వచ్చింది," అని అన్నారు.

"గత నెల 18న జరిగిన రాష్ట్ర బంద్ బీసీల ఐక్యతకు నిదర్శనం. ఇప్పుడు తెలంగాణ ఉద్యమం తరహాలోనే రిజర్వేషన్ల సాధన కోసం సామాజిక శక్తులను ఏకం చేస్తాం," అని జాజుల శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. ఈ నెల 6 నుంచి వరుస పోరాటాలతో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు.

బీసీ రిజర్వేషన్ల అంశంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా ఇండియా కూటమి తరఫున ప్రయత్నిస్తామని తెలిపారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ, "బీసీలకు దశాబ్దాలుగా రాజకీయ అన్యాయం జరుగుతోంది. పార్టీ భేదాలు పక్కనపెట్టి పోరాటం కొనసాగిద్దాం," అని పిలుపునిచ్చారు.

ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, "బీసీ ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుంది. బయట నుంచే కాకుండా ప్రత్యక్షంగా పాల్గొంటాం," అని ప్రకటించారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, "బీసీలు తెలంగాణలో ఒంటరిగా లేరు. ప్రజలందరూ వారితోనే ఉన్నారని ఇటీవలి బంద్ చాటింది," అన్నారు. సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ, "తరతరాలుగా కొనసాగుతున్న బీసీల అన్యాయాన్ని అంబేద్కర్, పూలే చూపిన మార్గంలో దండుకట్టి ఎదుర్కోవాలి," అని పిలుపునిచ్చారు. సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కొల్లేటి ప్రభాకర్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ కాలేజీల బంద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలలో ప్రభుత్వం చూపుతున్న ఆలస్యంపై నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఈరోజు నుంచే తాళాలు వేసేశాయి. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఫతి) ఆధ్వర్యంలో ఈ బంద్ ప్రారంభమైంది. ప్రభుత్వం బకాయిలను పూర్తిగా చెల్లించే వరకు ఉద్యమం కొనసాగుతుందని యాజమాన్యాలు ప్రకటించాయి. గడువు ముగిసినా నిధులు విడుదల కాకపోవడంతో, నవంబర్ 3 (సోమవారం) నుంచి నిరవధిక బంద్ పాటించనున్నట్లు ఫతి ప్రకటించింది. రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ, బీఈడ్, ఎంబీఏ, నర్సింగ్, లా, ఎంసీఏ తదితర విభాగాలకు చెందిన అన్ని ప్రైవేట్ కళాశాలలు ఈ నిరసనలో పాల్గొంటున్నాయి. యూనివర్సిటీ పరిధిలో ఉన్న పలు కళాశాలల్లో పరీక్షలు వాయిదా పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,500 ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్‌లో ఉన్నాయని ఫతి నాయకులు తెలిపారు. ఈ నెల 6న దాదాపు లక్షన్నర మంది అధ్యాపకులు, సిబ్బంది హాజరయ్యే మహాసభను నిర్వహించనున్నారు. నవంబర్ 10 లేదా 11న 10 లక్షల మంది విద్యార్థులతో హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాల ముట్టడి, జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట ఆందోళనలు కూడా చేపట్టనున్నట్లు నాయకులు ప్రకటించారు. ఇక మరోవైపు, ప్రభుత్వం ప్రైవేట్ కాలేజీల బోధన ఫీజుల వినియోగంపై విజిలెన్స్ దర్యాప్తు ఆదేశించింది. కొన్ని సంస్థలు విడుదల చేసిన నిధులను తప్పుగా వినియోగిస్తున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణారావు అన్ని విద్యాసంస్థలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఈ చర్యల్లో పోలీసు, సీఐడీ, ఏసీబీ, ఇంటెలిజెన్స్ విభాగాల సహకారం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

### యాజమాన్యాల ఆగ్రహం

"మాకు రావాల్సిన బకాయిలు అడిగితే విచారణలతో భయపెడతారా?" అని ప్రైవేట్ కళాశాలల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయిలు అడిగినందుకు విజిలెన్స్ విచారణలు పెట్టడం బ్లాక్‌మెయిల్ ప్రయత్నమని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తప్పుడు లబ్ధిదారులకు మళ్లించిన అధికారులు ఉన్నా, వారిపై మాత్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.





## వేద కన్వెన్షన్ హాల్ లో వైభవంగా నవీన్ సాగర్- మనిషా లా వివాహ రిసెప్షన్ వేడుక

### హాజరైన పలు రాజకీయ నేతలు పలు రంగాల ప్రముఖులు బంధు మిత్రులు

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం ద్వారకా మహి నగర్ నివాసి సాగర్ కన్స్ట్రక్షన్ బిల్డర్ సూధం శేఖర్ సాగర్ కుమారుడు నవీన్ సాగర్,- మనిషా వివాహ రిసెప్షన్ వేడుక ఆదివారం వేద కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది, ఈ వేడుకకు పలు రాజకీయ పక్షాల నేతలు, పలు రంగాల ప్రముఖులు, సగర సంఘం నాయకులు, పాత్రికేయ మిత్రులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అధిపతులు, బంధుమిత్రులు హాజరై నవ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నవ దంపతుల తల్లితండ్రులు సూదం శేఖర్ సాగర్- నిర్మల, గట్టు జగన్ మోహన్ రెడ్డి - అనిత, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో గొల్లూరి రాములు సాగర్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ నగర్, మన సాధన సమితి నాయకులు వడ్డేపల్లి దశరథ సాగర్, రాసాల మహేష్ సాగర్, గొల్లూరి మురళి సాగర్, గొల్లూరి శ్రీధర్ సాగర్, కృష్ణ సాగర్, వడ్డేపల్లి రాములు సాగర్,కల్లెట్ల నర్సింగ్ సాగర్, అక్కనపల్లి వీరయ్య, తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ మనదే!

తప్పనిసరి అని సీఎం ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్లు తీసుకున్న బాధ్యతలపై పార్టీ అధిష్ఠానం నిరంతరం సమీక్ష చేస్తోందని చెప్పారు. "వచ్చే వారం ప్రతి మంత్రి పూర్తి సమయాన్ని ఉపఎన్నికపై కేంద్రీకరించాలి," అని సూచించారు.

### ప్రతిపక్ష ఆరోపణలకు వెంటనే కౌంటర్

బీఆర్ఎస్, బీజేపీ ఆరోపణలకు తక్షణ ప్రతిస్పందన ఇవ్వాలని సీఎం రేవంత్ ఆదేశించారు. సోషల్ మీడియా, గ్రౌండ్ లెవెల్ ప్రచారంలో మంత్రులు చురుకుగా ఉండాలని సూచించారు. "బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బయటకు తెస్తున్నాం. ఈ విషయాన్ని జూబ్లీహిల్స్ ఓటర్లకు స్పష్టంగా వివరించండి," అని అన్నారు.

### సోషల్ మీడియా వారియర్స్‌కి ఆదేశాలు

సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రతికూల ప్రచారాన్ని మంత్రులే స్వయంగా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. "కేటీఆర్ చేస్తున్న ఆరోపణలకు వెంటనే సమాధానం ఇవ్వాలి. బీఆర్ఎస్ సెంటిమెంట్‌లను వాడుకునే ప్రయత్నాన్ని తిప్పికొట్టండి. సోషల్ మీడియా వారియర్స్‌ను అప్రమత్తం చేయండి," అని ఆయన ఆదేశించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అజారుద్దీన్ తదితరులు హాజరయ్యారు.

## పేదల ఇళ్లు నేలమట్టం.. పెద్దల అక్రమాలకు రక్షణ?

హైదరాబాద్, నవంబర్ 3: "హైడ్రా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పేదల మీద నడిపిన బుల్డోజర్లతో వందల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. రేవంత్‌రెడ్డి సర్కారు రెండు సంవత్సరాలుగా ఒక్క కొత్త ఇల్లు కట్టకపోయినా, ఉన్నవాటిని నేలమట్టం చేయడమే పనిగా పెట్టుకుంది," అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో కలిసి జరిగిన సమావేశంలో ఆయన "హైడ్రా దుర్వినియోగం: పేదలకు అన్యాయం, పెద్దలకు రాయితీ" పేరిట ఎగ్జిబిషన్ ప్రారంభించారు. కూల్చివేతల దృశ్యాలను, బాధితుల కథలను చూపుతూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. "మరిన్ని 500 రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం తిరిగి వస్తుంది. అప్పుడు ప్రతి బాధితుడికి న్యాయం చేస్తాం," అని హామీ ఇచ్చారు. కేటీఆర్ మాట్లాడుతూ, "పెద్దలు చెరువుల్లో ఇళ్లు కట్టుకుంటే ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉంటుంది. కానీ పేదలు తలదాచుకునే చోటుకే బుల్డోజర్ పంపిస్తారు. చాంద్రాయణగుట్టలో పాఠశాలల్ని కూడా కూల్చేశారు. గర్భిణులు, చిన్నపిల్లలు వీధులపై పడిపోవడం సిగ్గుచేటు," అని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్, తిరుపతిరెడ్డి వంటి పెద్దలు చెరువుల పక్కన నిర్మాణాలు చేశారని ఆరోపిస్తూ, "సున్నం చెరువులో పేదలు ఇల్లు కడితే తప్పు, దుర్గం చెరువులో తిరుపతిరెడ్డి కట్టిన ఇల్లు మాత్రం సరైందా?" అని ప్రశ్నించారు. "శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ గాజులరామారంలో 11 ఎకరాలు ఆక్రమించుకున్నా ప్రభుత్వం అండగా నిలిచింది. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇల్లు చెరువులో ఉన్నా చర్యలు తీసుకోలేదు. హైడ్రా అధికారులకు పెద్దల ఇంటి ముందు నోటీసు ఇవ్వే ధైర్యం లేదా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రాహుల్ గాంధీ యూపీలో 'బుల్డోజర్ నా శరీరంపై నడిపినా ఆపాలి' అన్నారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ బుల్డోజర్లు పేదల ఇళ్లను కూల్చుతున్నప్పుడు ఆయన ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు?" అని ప్రశ్నించారు. కేటీఆర్ చివరగా, "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కూల్చివేతలు తప్పు అన్నారు. కానీ సీఎం అయ్యాక పేదలపైనే దాడులు చేస్తున్నారు. ఇది ద్వంద్వ వైఖరి, ప్రజాస్వామ్యానికి అవమానం," అని ధ్వజమెత్తారు.

## మజ్లిస్‌కు తవంచిన సీఎం రేవంత్

గోల్కొండ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేటలో మాట్లాడుతూ, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి మజ్లిస్ పార్టీ ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. "ప్రధానమంత్రి పదవి కాదు, ఓట్ల కోసం మజ్లిస్ మాటకే సీఎం తలవంచుతున్నారు. ఇంతటి దాస్య ధోరణి తెలంగాణ చరిత్రలో చూడలేదు," అని ఆయన వ్యాఖ్యానించారు. తాజా ఎన్నికల్లో మజ్లిస్ అనుకూలత కోసం కాంగ్రెస్ పార్టీ తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టిందని ఆయన విమర్శించారు. "మజ్లిస్ పాత అభ్యర్థినే ఇప్పుడు కాంగ్రెస్ ప్రతినిధిగా నిలబెట్టడం, అజహరుద్దీన్‌కు పదవి ఇవ్వడం ఇవన్నీ రాజకీయ లాభాల కోసం తీసుకున్న నిర్ణయాలు," అని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, "మజ్లిస్ ఒత్తిడికి లోనై విలువైన ఆర్మీ భూములను ముస్లిం సమాధుల కోసం కేటాయించడం నేరమే. ప్రభుత్వానికి అందరికీ సమాన న్యాయం చేయడం ప్రధాన బాధ్యత," అన్నారు.

## ఓంకార్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### కాలనీ అధ్యక్షునిగా మిద్దె శ్రీనివాస్ గౌడ్



ఎల్బీనగర్, 2 నవంబర్ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మిద్దె శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జే. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా పి. సర్వయ్య, రామస్వామి చారి, సంయుక్త కార్యదర్శులుగా సురేష్, శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా రవికుమార్, అడ్వైజర్లుగా యాదగిరి సాగర్, శివారెడ్డి, శ్రీకాంత్, సంతోష్, గౌరవ అధ్యక్షులుగా ఆంజనేయులు గౌడ్, నరసింహారెడ్డిల ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మిద్దె శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీ పెద్దలకు, సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా కాలనీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అహర్నిశలు సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం పాటు పడతామని తెలిపారు.

## సోదరుడు గంట నవీన్ సాగర్-

## మీనాక్షి ల వివాహానికి కుటుంబ సమేతంగా విచ్చేయండి

### బంధుమిత్రులకు శుభలేఖలను అందజేస్తున్న గంట సాయి సాగర్



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంట రాములు సాగర్ – గంట ధనమ్మ ద్వితీయ కుమారుడు గంట నవీన్ సాగర్ –మీనాక్షి వివాహం ధన్వేశ్వురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరుగు వివాహ మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరుకావాలని, నూతన వధూవరులు నవీన్ సాగర్– మీనాక్షిల ను ఆశీర్వదించాలని వార్త మిర్రర్ యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ కు శుభలేఖను అందించారు గంట సాయి సాగర్

## పరంజ్యోతికి ఓయూ నుంచి డాక్టరేట్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 2 ....ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్ మెంట్ నుంచి ప్రొఫెసర్ విజయలక్ష్మి రెడ్డి పర్యవేక్షణలో " ఏ స్టడీ ఆన్ అండర్ స్టాండింగ్ బెగ్గరి ఇన్ హైదరాబాద్ అండ్ ఇన్ సైట్ ఇన్ టు రిహాబిలిటేషన్ పాసిబిలిటీస్" (హైదరాబాదులో బిక్షాటనపై అధ్యయనం- పునరావాస అవకాశాలు ) అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను కె . పరంజ్యోతికి ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం డాక్టరేట్ ను ప్రకటించింది. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి కల్స అనే గ్రామం లోని పేద విశ్వకర్మ కుటుంబానికి చెందిన భారతి ఈశ్వరయ్య దంపతుల కుమార్తె పరంజ్యోతి. పదవ తరగతి తర్వాత వివాహం అయినప్పటికీ తన భర్త కుమార్ ప్రోత్సాహంతోనే ఇంటర్ లో జాయిన్ అయి డిగ్రీ, పీజీ, బీఈడీ తో పాటు పిహెచ్డి కోర్సులను పూర్తి చేసుకున్నానని పరంజ్యోతి తెలిపారు. అలాగే తన కూతురు ప్రీతి, కుమారుడు నీరజులు కూడా తనను ప్రోత్సహించి సహకారం అందించారని ఆమె వివరించారు. తన పరిశోధనకు సహకరించిన గైడ్ ప్రొఫెసర్ విజయలక్ష్మి రెడ్డి, ఓయూ సోషియాలజీ డిపార్ట్ మెంట్ అధ్యాపకులకు డాక్టర్ పరంజ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.



## ఉచిత మెగా హెల్త్ కార్యక్రమంలో

## విశిష్ట అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్..

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ కాలనీలో, మెడిప్రిక్స్ ఫార్మసీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హొలీస్టిక్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పాల్గొన్నారు. ఉచిత హెల్త్ క్యాంపు కార్యక్రమం ఏర్పాటు చేసిన టీపిపిసీ స్పోక్ పర్సన్ మైదాం బాలకృష్ణ ని, మెడిప్రిక్స్ ఫార్మసీ యాజమాన్యము కు, శ్రీ శ్రీ హొలీస్టిక్ హాస్పిటల్ యాజమాన్యన్ని ఈ సందర్బంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా టీపిపిసీ స్పోక్ పర్సన్ మైదాం బాలకృష్ణ, రాజారాజేశ్వరి నగర్ కాలనీ అధ్యక్షులు సుద్దపల్లి విజయకృష్ణ, మధు ముదిరాజ్, సంతోష్, రమణ, విశ్వేశ్వర రావు, సతేందర్ సింగ్, అజయ్ సింగ్, కే. శ్రీనివాస్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ పార్టీ విజయం

## కోసం ఇంటింటి ప్రచారంలోయలమంచి ఉదయ్ కిరణ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, సతీష్, వంశీ, ప్రవీణ్, శ్రీనివాసులు, నాగసాయి తదితరులతో కలిసి ఎస్పీఆర్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను వినడమే కాకుండా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళా శ్రేయోభివృద్ధి పథకాలు, యువతకు ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సదుపాయాల విస్తరణ, గృహ వసతి సదుపాయాల వంటి ప్రధాన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. యలమంచి ఉదయ్ కిరణ్ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ యొక్క సేవా తపన, సమాన అభివృద్ధి పట్ల నిబద్ధత, పారదర్శక పాలనను ప్రజల ముందుంచారు.

## శాస్త్రీయ సమాజం కొరకు జన విజ్ఞాన వేదిక కృషి అభినందనీయం

### జిల్లా అదనపు కలెక్టర్ అమిత్



మిర్యాలగూడ నవంబర్ 2:- (వార్త మిర్రర్) శాస్త్రీయ సమాజ నిర్మాణం కొరకు విద్యార్థి దశనుండే విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ సంబురాలను జనవిజ్ఞాన వేదిక నిర్వహించడం అభినందనీయమని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక సబ్ కలెక్టరేట్ లో చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాల, ఆరోగ్య ఆహారపు అలవాట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, మూర్ఛ రోగులకు ఉచిత వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని సబ్ కలెక్టర్ అమిత్ అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అవసరం వున్నచోట సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో పాఠశాల స్థాయినుండే శాస్త్రీయ వైఖరులు పెంపోందించే విధంగా 8, 9, 10 తరగతుల విద్యార్థులకు చెకుముకి సంబురాలు పేరుమీద నవంబర్ 7న పాఠశాల స్థాయి, నవంబర్ 21 న మండల స్థాయి, నవంబర్ 28 న జిల్లా స్థాయి, డిసెంబర్ 12, 13,14న కరీంనగర్ లో రాష్ట్ర స్థాయి పరీక్షలు తెలంగాణ సమగ్ర శిక్షా విభాగం సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా గత 36 సంవత్సరాలనుండి పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఇట్టి పరీక్ష లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు పాఠశాల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కట్టా మధుసూదన్, జిల్లా కోశాధికారి ఉస్మాన్ అలీ పాల్గొన్నారు

## ఆరోగ్యం పై భరోసా కల్పిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్"

### - సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి





కల్వకుర్తి నవంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- ల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలోఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ 300 మందికి పైగా క్యాంప్ కి రాగ 239 మందికి రక్త పరీక్షలు చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులో లేక, ఆరోగ్యం పై తగిన అవగాహన లేక చిన్న సమస్యలు కూడా పెద్దలు సమస్యలుగా మరి ఇబ్బంది పడుతున్న నిరుపేదప్రజలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ వ్యాప్తంగా"సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా" కార్యక్రమంలో బాగంగా ఏర్పాటు చేస్తున్న ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మేము మా ఐక్యత ఫౌండేషన్ ద్వారా సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా అనే కార్యక్రమంతో నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకుఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచామని,అలాగేకంటి సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పేద ప్రజలఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ చూపునందించే ప్రయత్నం చేస్తున్నామని,వీటితో పాటు.గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలు ఆర్థిక భారంతో వైద్య పరీక్షలు నిర్లక్ష్యం చేస్తున్నారని,మా ముఖ్య ఉద్యేశ్యం వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం,వారికి తగిన నివారణ చర్యలను సూచించడం,గ్రామ స్థాయిలో ప్రజలలో ఆరోగ్య అవగాహన కల్పించడం,అందుకే ఈ ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని ప్రారంభించి,క్యాంపు లో ముఖ్యమైన డయాగ్నొస్టిక్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచ్ లింగమయ్య,గ్రామ సీనియర్ నాయకులు బంగారయ్య, మధు,కృష్ణయ్య శెట్టి, మల్లారెడ్డి,మధు సూదన్ రెడ్డి,కేశవులు, రవి,నంద్య నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ పరిపాలన విభాగం మౌలిక వసతుల సమీక్ష





హైదరాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 2... ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) పరిపాలన విభాగం ప్రాంగణంలోని వివిధ సౌకర్యాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులను సమగ్రంగా సమీక్షించింది. దీని ముఖ్య ఉద్దేశం విద్యార్థుల సంక్షేమం మరియు మౌలిక వసతులు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవడమే. ఈ తనిఖీకి ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి, ప్రొఫెసర్ కుమార్ మొలుగారం నాయకత్వం వహించారు. ఈ ఉన్నత స్థాయి బృందంలో రిజిస్ట్రార్ ఓయూ, ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, చీఫ్ వార్డెన్, డాక్టర్ జి. శ్రీనివాస్ రావు, మరియు బిల్డింగ్ డివిజన్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిత సహా ఇతర పరిపాలనా సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పలు చోట్ల తనిఖీ చేశారు. ముఖ్యంగా ఈ బృందం సి హాస్టల్ ను పూర్తిగా తనిఖీ చేసి భవనం యొక్క నిర్మాణ పరిస్థితిని, మెస్ సౌకర్యం యొక్క కార్యాచరణ సామర్థ్యాన్ని అంచనా వేసింది. ఎన్.ఆర్.ఎస్. హాస్టల్లో అధికారులు నేరుగా విద్యార్థులతో సంభాషించి, వారి నివాస పరిస్థితులు మరియు సౌకర్యాలపై అభిప్రాయాలు సేకరించారు. అదేవిధంగా ఆరోగ్యం సంక్షేమం వంటి ప్రాంగణంలోని వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, బృందం యూనివర్సిటీ హెల్త్ సెంటర్ లో జరుగుతున్న పనులు ఇప్పటికే ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. క్రీడా మౌలిక వసతులు.... అధికారులు కొత్తగా నిర్మించిన సింథటిక్ ట్రాక్ను సమీక్షించారు. తనిఖీ అనంతరం, విద్యార్థులు ఉపయోగించుకోవడానికి వీలుగా, ఇటీవల ప్రారంభించిన దుందుభి సదుపాయం వద్ద మిగిలి ఉన్న పనులను రేపటి నుంచే ప్రారంభించాలని ఉపకులపతి తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఈ చొరవతో కూడిన తనిఖీ, విద్యార్థులు మరియు సిబ్బంది కోసం నాణ్యమైన సౌకర్యాలను నిర్వహించడానికి మెరుగుపరచడానికి యూనివర్సిటీకి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది.

## అమీర్ పేట్ ప్రకండ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హుతాత్మ దివాస్ రక్తదాన శిబిరం.



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 :

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మన్సాన్ పల్లి ఎక్స్ రోడ్ లొ ఆదివారం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహేశ్వరం సి ఐ వెంకటేశ్వర్లు విశ్వహిందూ పరిషత్ మహేశ్వరం జిల్లా కార్యదర్శి మండల రాజు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా బజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా కన్వీనర్ ఎర్ర రాఘవేందర్ మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం ధ్వంసం చేసి బాబర్ అనే వాడు అక్రమంగా బాబ్రీ మసీదు నిర్మాణాలు చేయడం జరిగింది. ఆ యొక్క అయోధ్య రామ మందిరం ధ్వంసం చేసిన తర్వాత ఎన్నో ఉద్యమాలు ఎన్నో పోరాటాలు విశ్వహిందూ పరిషత్ ద్వారా నిర్వహించడం జరిగింది దానిలోని భాగంగా 1990వ సంవత్సరంలో జరిగినటువంటి కర సేవలు కొఠారి బ్రదర్స్ వాళ్ళ ప్రాణాలను ఫణంగా పెట్టి అక్కడ ఏవైతే బాబ్రీ మసీద్ నిర్మాణం చేశారు దాని గుమ్మటాల పైకి ఎక్కి అక్కడ కాషాయ జెండాను ఎగరవేయడం జరిగింది ఆనాడు ఏదైతే కరసేవ జరిగిందో ఆ కరసేవకు వ్యతిరేకంగా అక్కడున్న ప్రభుత్వం కరసేవకులపై కాల్పులు జరిపి ఎంతో మంది ప్రాణాలను తీసింది ఎవరైతే కొఠారి బ్రదర్స్ ఉన్నారు వారు గుమ్మటాలని కాషాయ ధ్వజం పెట్టారు అని వాళ్ళు గుండెలపై తుపాకీ తూటాలతో కాల్చి చంపడం జరిగింది. కొఠారి బ్రదర్స్ నీ స్ఫురించుకుంటూ ప్రతి సంవత్సరం వారం రోజులు వారి జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు దానిలో భాగంగా ఆదివారం మన్సన్ పల్లి ఎక్స రోడ్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఎంతోమంది యువకులతో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో బజరంగ్ దళ్ అమీర్ పేట్ ప్రఖండ కన్వీనర్ కొండూరి వంశీ బజరంగ్దళ్ సహా కన్వీనర్ గఘపురం శివ కుమార్, బజరంగ్దళ్ సహా కన్వీనర్ మండల ఈశ్వర్, జిల్లా ప్రచార ప్రముఖ్ రాంరెడ్డి, బండి రమేష్, అమీర్ పేట్ ప్రకండ అధ్యక్షులు మహేష్, కార్యదర్శి రాఘవేందర్, ఉప అధ్యక్షులు శ్రీనివాస్, ప్రఖండ సంయోజక్ వంశీ, ప్రకండ సహా సంయోజక్ దేవేందర్. మరియు వివిధ గ్రామాల విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## బాధలో ఉన్న కుటుంబానికి భరోసా - ఉప్పల ట్రస్ట్"

### - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి నవంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామం జక్కుల బాలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని పంజుగుల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. బాలమ్మ కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ తరఫున వారి భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు ఖాజా,ఇప్ప సాయిబాబు,పెద్దరాజు చంద్రయ్య,మాజీ ఉప సర్పంచ్ శ్రీను,సురేందర్,మేస్త్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం గీతికా కూచిపూడి డాన్స్ అకాడమీ నాట్య గురువులు శ్రీమతి లక్ష్మి కృష్ణ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో బ్రహ్మాంజలి, ఆనంద నర్తన గణపతిమ్, లక్ష్మి స్తుతి, ఒకపరికొకపరి, కృష్ణ శబ్దం, అలరులుకురియగా, చంద్ర చూడ, ధీమ్ నాదిర్ ధీమ్, గంధము పూయరుగా , శివ శంభో, చిదంబర నాతనం, నటరాజ తాండవం, శివాష్టకఎం, దశావతరాలు, కొలువైతవరంగశాయి అంశాలను సాత్విక, వింధ్య, శాన్వి, చారిత్రిక, శాన్విత, ప్రణమ్య, అనన్య, శర్వాని, యోగ్యశ్రీ, అద్వితి, కనిష్క, మహతి, ప్రజ్ఞ, మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి నవంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:–సీఎం ఆర్ఎఫ్ పేదలకు వరంగా మారిందని ప్రజారోగ్య పరిరక్షణే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని పేద ప్రజలకు కార్పొరేట్ ఆస్పత్రి తరహాలో వైద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ పేదలకు అందజేస్తుందనీ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన ఇంద్రకంటి మమత భర్త నరేష్ గౌడ్ కి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ 25.000 వేల రూపాయల చెక్కును ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాదులోని వారి నివాసంలో లబ్ధిదారునికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాడ్యాల జైపాల్ రెడ్డి ,ఇంద్రకంటి రాఘవేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ పేట శిరిడిసాయి మందిరంలో సత్యనారాయణ స్వామి వ్రతం

మిర్యాలగూడ, నవంబర్ 2:– (వార్త మిర్రర్) కార్తీక మాసం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హనుమాన్ పేట శిరిడి సాయిబాబా మందిరంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవింద్ పాండే ఆధ్వర్యంలో స్వామివారికి ధూప దీప నైవేద్యాలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు దంపతులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దయాకర్, నీలా పాపారావు, పెంద్యాల పద్మ, గంధం సైదులు, పంతులు శ్రీనివాస్, గార్లపాటి శ్రీనివాస్, విజయ, కీర్తి అశోక్ పాల్గొన్నారు.



## ఘనంగా గోసంగి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 2

జగిత్యాలలో గోసంగి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయిచరణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోసంగి సమాజం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మరింతగా ఎదగాల్సిన అవసరం ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గోసంగి నాయకులు ధైర్యంగా పోటీ చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా గోసంగి జిల్లా కమిటీలు, మండల కమిటీలు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేష్, ఉపాధ్యక్షులు ఔషధం రవీందర్, కదాసి అరుణ్, అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి, కోశాధికారి అంకమల్ల రమేష్, ప్రచార కార్యదర్శి అంకమల్ల మోహన్, మహిళా అధ్యక్షురాలు కిన్నెర మల్లవ్వ, రాష్ట్ర గౌరవ సలహాదారు సురభి శంకరయ్య, రాష్ట్ర నాయకులు చుంచు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా నుండి ఉపాధ్యక్షుడు నేరేళ్ల వినోద్ కుమార్, జిల్లా నాయకులు కలమడుగు రమేష్, ములుగు వెంకటేష్, సొరుపాక మహేష్, అంకమల శంకర్, పరందము తదితరులు హాజరయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు నిషాని రవీందర్, ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి రామచంద్రం, ఉపాధ్యక్షుడు సనుగులు శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బెక్కెం బాలయ్య తదితరులు పాల్గొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సంకల్పబద్ధత వ్యక్తం చేశారు.

# బీజేపీ - కాంగ్రెస్ పార్టీలకు బిఆర్ఎస్ పార్టీ లో చేరికల జోరు

పున్నమి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజ కవర్గం జల్పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ కి చెందిన బీజేపీ, కాంగ్రెస్, నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. సీనియర్ నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి సూచన మేరకు ఈ చేరికలు జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఉస్కెమూరి నిరంజన్ నేత ఆధ్వర్యంలో జరిగాయి.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రా రెడ్డి అనంతరం పార్టీ లో చేరిన నాయకులు మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం సబితమ్మ ప్రత్యేక శ్రద్ధ వహించి మౌలిక సదుపాయాల కొరకు నిధులు కేటాయించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ,. ఈ విషయమునకు సంబంధించి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా సబితమ్మ కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని అన్నారు,. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సబితమ్మ చేసిన అభివృద్ధి పుణ్యమా అని శ్రీరామరక్షగా జీవించామని,..గత రెండు సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోలేని విధంగా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నామని,.. అందుకే భవిష్యత్తులో అభివృద్ధి కూడా సబితమ్మ తోనే సాధ్యమని గ్రహించి ఆమె వెంట నడుస్తామని ఆదివారం పార్టీలో చేరటం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే పరమావదిగా భావిస్తూ, నా సాయ శక్తుల మీ అందరి సంక్షేమ కొరకు కృషి చేస్తానని,.. పార్టీలో చేరిన నాయకులు,



కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ (హమీద్) భాయ్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ మహిళా ఉపాధ్యక్షురాలు కర్నాటి పద్మ నాయకులు సాధిక్, శేఖర్, వాసుబాబు అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సామూహిక సత్యనారాయణ స్వామి కథలో పాల్గొన్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 2.... కమలానగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించబడిన సామూహిక సత్యనారాయణ కథ లో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్తిక శుక్ల ఏకాదశి ను పురస్కరించుకొని తులసి వివాహం నిర్వహించారు. అలాగే శ్రీ సత్యనారాయణ కథ లో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నేడు కార్తీక శుక్ల ఏకాదశి. దీనినే ఉత్థాన ఏకాదశి అని కూడా పిలుస్తారని చెప్పారు. ఈ పవిత్రమైన రోజునే శ్రీ మహావిష్ణువు నాలుగు నెలల యోగ నిద్ర నుంచి మేల్కొంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో చాతుర్మాసం ముగిసి నేటి నుంచి పెళ్లిళ్లు సహా అన్ని రకాల శుభకార్యాలు తిరిగి ప్రారంభమవుతాయన్నారు. అలాగే ఈరోజు భక్తులు ఉపవాస దీక్షతో విష్ణుమూర్తిని పూజిస్తూ తులసి వివాహం నిర్వహిస్తారు. ఈ ఏకాదశి సర్వ పాపాలను తొలగిస్తుందని నమ్మకం, అలాగే ఈ పర్వదినాన తనను ఆహ్వానించి స్వామివారి ఆశీర్వాదం లభించేలా చేసినందుకు కమలా నగర కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పోలేమ, గాయత్రి అలాగే కాలనీ సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.



# త్యాగాల బాటలో 46 వసంతాల యువజన ఉద్యమాల సారథి డివైఎఫ్ఐ

**తెలంగాణలో తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలి**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్**



మిర్యాలగూడ నవంబర్ 2:– (వార్తమిర్రర్) యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తూ, దేశభక్తి కలిగిన, దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘంగా, యువజన ఉద్యమాల రథసారథిగా డివైఎఫ్ఐ ఉందని జిల్లా అధ్యక్షులు రవినాయక్ అన్నారు. మిర్యాలగూడ పట్టణం సీతారాంపురంలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ దేశంలో యువతను పాలకులు మోసపూరిత వాగ్దానాలతో పెడదారి పట్టిస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీ అమలు చేయకుండా యువతను మోసం చేస్తున్నాయని, దేశంలో యువ శక్తి నిర్వీర్యం అయిపోతుందని, ఇలాంటి సందర్భంలో యువతను సక్రమ మార్గంలో నడిపేందుకు డివైఎఫ్ఐ నడుంబిగించిందన్నారు. ఏర్పడిన తర్వాత ఈ దేశం కోసం సంఘం కోసం అనేక మంది డివైఎఫ్ఐ నాయకులు ప్రాణాలు అర్పించారని , వారి త్యాగాలతో డివైఎఫ్ఐ నేడు దేశంలో అతిపెద్ద యువజన సంఘం గా ముందుకు పోతుందన్నారు. దేశంలో యువజన సంఘాలను ముందు నడిపించే రథసారథిగా డివైఎఫ్ఐ ఉందని గుర్తు చేశారు. నవంబర్ 1, 2, 3న రాష్ట్ర వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆవిర్భావ కార్యక్రమాలు అన్ని గ్రామాలలో, వాడలలో బస్తీలలో, ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానీవ్వమని దేశ సమగ్రత, ఐక్యత కోసం పని చేసిన సంఘం డివైఎఫ్ఐ అన్నారు. దేశంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన, దేశంలో ఉన్న యువతకు సక్రమ మార్గంలో పెట్టడం కోసం డివైఎఫ్ఐ పనిచేస్తుందన్నారు. దినోత్సవాలు గ్రామగ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు.5జి సాంకేతిక, ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) చంద్రుడిపై మనిషి కాలు మోపుతున్న కాలంలో కూడా బీజేపీ ప్రజలను మూఢ నమ్మకాల ఊబిలోకి నెడుతోందని, దేశ ప్రజలు, దళిత, గిరిజన వ్యతిరేక విధానాలు బిజెపి, ఆర్ఎస్ఎస్ అవలంబిస్తోందని, వాస్తవాలని దాచి ప్రజలను కులం మతం మత్తులో ముంచే ప్రయత్నం చేస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం అయ్యాయని దుయ్యబట్టారు. అలాగే బీజేపీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆ విషయమే మర్చిపోయిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేస్తానని చెయ్యడం లేదన్నారు. ఇలా ప్రజలను మోసం చేసి, అభివృద్ధి లేని చోట మసిపూసి మారేడుకాయ లాగ అభివృద్ధిని చూపించే ప్రయత్నాన్ని నిశ్శబ్దంగా గమనిస్తున్నారని, బూర్జువా రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో తప్ప మరో సందర్భంలో ప్రజలను గుర్తించరని, కనుక ఇలాంటి వాళ్ళకి ఎన్నికల సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబు నాయక్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు గూడా నాగేంద్రప్రసాద్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎండి. వదుద్, నాయకులు మౌలాలి, వినోద్, నాగరాజు, శేఖర్, లక్ష్మణ్, గిరి, శ్రీను నాయక్, వీరన్న, సైదా పాల్గొన్నారు

# వర్షాలకు దెబ్బతిన్న పంటల రైతులకు ప్రభుత్వం అదుకోవాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

కొండ మల్లేపల్లి నవంబర్ 02 వార్త మిర్రర్ కొండ మల్లేపల్లి మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు గాలి కి దెబ్బతిన్న పంటలను కొండ మల్లేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పలు గ్రామాలు ఫకీర్ పురం రాంపురం నేనావత్ తండా చిన్ననేనిపల్లి పరిశీలించగా నష్టపోయిన రైతులతో మాట్లాడటం జరిగింది.రాంపురం నేనావత్ తండా గ్రామానికి చెందిన రవి రాము తండ కు సంబంధించిన పది కుటుంబాలు రైతులు ఇటీవల కురిసిన వర్షానికి సర్వేనెంబర్ 538,539,540, 546 సర్వే నెంబర్లుసుమారు. 70 ఎకరాలు పంట చేస్తే 40 ఎకరాలు. అకాల వర్షాలకు. కిందపడి దెబ్బ తిన్నాయి. రైతులు తెలిపారని వారన్నారుఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఎకరానికి సుమారు 40000 రూపాయలు పెట్టుబడి పెట్టి పది పదిహేను రోజుల్లో పంట చేతికి వచ్చే తరుణంలో ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాలకు గాలికి వరి పంట పొలాలు కిందపడి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. ప్రైవేట్ అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో నష్టపోవడంతో అప్పుల పాలైన రైతులు తీవ్రమైన ఆందోళన ఆవేదనతో ప్రభుత్వం సహాయం కోసం ఎదురుచూస్తున్నారు ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30000ముప్పైవేల వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను



ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కావలి కృష్ణయ్య కొండం మల్లెపల్లి వ్యవసాయ కాని సంఘం మండల నాయకులు అందుగుల కేశవులు పీఏ పల్లి మండల బాధ్యులు దేవయ్య రైతులు రవి కుర్ర దేవి లక్ష్మణ్ పాండు చందా పాల్గొన్నారు.

# కాప్రాలో 'ది ఫర్‌టైల్స్' పెట్ క్లినిక్ ప్రారంభం

## పెంపుడు జంతువులకు సకాలంలో చికిత్స అందించాలి: రేణు దేశాయ్

కాప్రా, వార్త మిర్రర్, నవంబర్ 2: కాప్రాలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "ది ఫర్‌టైల్స్"పెట్ క్లినిక్, స్టోర్, ఫార్మసీ, బోర్డింగ్ సెంటర్‌ను నేడు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ వెట్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. జ్ఞాన ప్రకాష్ మంతాని, సినీ నటి, ఎస్.ఏ.ఏ.ఎస్,స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు రేణు దేశాయ్ హాజరయ్యారు. క్లినిక్‌ను ప్రారంభించిన అనంతరం రేణు దేశాయ్ మాట్లాడుతూ పెంపుడు జీవులకు సరైన సమయంలో చికిత్స అందించాలని, వాటిపట్ల ప్రేమతో, ఆప్యాయతతో వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆర్.టి.డి.ఎఫ్.ఓ. కాజీపేట పురుషోత్తం పాల్గొన్నారు.క్లినిక్ నిర్వాహకులు డా. సహజ్ కాజీపేట మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో ఇంట్లో పెంచుకునే జంతువుల కోసం అవసరమైన వ్యాక్సిన్‌లు, ఔషధాలు, ఆహారం మరియు ఇతర వస్తువులు అన్నీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేకాక, పెంపుడు జీవులకు అత్యవసరమైన శస్త్రచికిత్స సదుపాయాలు కూడా కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా తమ క్లినిక్‌ను సందర్శించే వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్‌లు అందిస్తున్నామని, పెంపుడు జంతువులకు ఉత్తమ స్థాయి సేవలు అందిస్తామని డా. సహజ్ తెలిపారు.





## మీర్పేట్ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాలాది చైతన్య

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని ఆదివారం మీర్పేట్ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు గంజి శ్రీనివాస్ హాజరై నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది మీర్పేట్ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా పాలాది చైతన్యను నియమిస్తున్నట్టు తెలిపారు యువకుడు కుల సంఘానికి సేవ చేయడానికి ఆసక్తిగా ఉన్నాడని గమనించి అతనికి సంఘం అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలియజేశారు కార్యదర్శిగా గద్దె బాలరాజ్ కోశాధికారిగా గద్దె సుధాకర్ ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు గంజి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి సంక్షేమ సంఘం2023 ఏర్పాటు చేశానని పద్మశాలీల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పాలాది చైతన్య యువకుడని ఆయన నాయకత్వంలో సంఘం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## మహేశ్వరం టు జూబ్లీహిల్స్ కు హస్తం నేతలు

### -ఇప్పటికే పలువురి నేతలకు ప్రచారం బాధ్యతలు

### -నవీన్ యాదవ్ గెలుపు- జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు

### బిఆర్ఎస్ బీజేపీ లపై కాంగ్రెస్ నేత కెఎల్ఆర్ ఆగ్రహం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మేజార్టీతో గెలిపించి అగ్రనేత రాహుల్ గాంధీజీ, సీఎం రేవంత్ రెడ్డి కు బహుమతి ఇద్దామని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం మహేశ్వరం నియోజకవర్గంలో సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించారు. డివిజన్లు, బూతుల వారీగా ఇంటింటి ప్రచారం చేయాలని హస్తం నేతలకు కేఎల్ఆర్ సూచించారు. ఇప్పటికే పలువురు నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళ నేతలు విడతల వారీగా ప్రచారంలో పాల్గొన్నారు. బీజేపీకి డిపాజిట్ గల్లంతు ఖాయమన్నారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. బీఆర్ఎస్ పార్టీ నేతలు సెంటిమెంట్ తో ఓటర్లను మభ్యపెడుతున్నారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ లో అన్ని కాలనీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని లక్ష్మారెడ్డి అన్నారు. 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నగరంలోని చెరువులు, పార్కులను కబ్జా చేసి నాశనం చేశారని కిచ్చెన్నగారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## షుగర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 2 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే షుగర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ఇటిక్యాల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 180 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 42 మంది ని గుర్తించి షుగర్ వ్యాధి వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు. నవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొడ్గం అంజిరెడ్డి, కోశాధికారి బెక్కెం తిరుపతి, డిసి బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు కొమ్ముల ఆది రెడ్డి, మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కనపర్తి శ్రీనివాస్, శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్, ప్రణయ్, గ్రామీణ వైద్యులు లయన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## అఖిల భారత సగర మహాసభ సగర వివాహ పరిచయ వేదికలో పాల్గొన్న న్యాయవాది రామ్మోహన్ సాగర్

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

అఖిలభారత సగర మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించే సగర వివాహ పరిచయ వేదికలను సగరులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సగర వివాహ వేదికల వల్ల మన కులం మన" బలం అనే విషయాన్ని కూడా తెలుస్తుందని అన్నారు, సగర వివాహ పరిచయ వేదికలో మంచి సంబంధాలు మన ముందుకు వస్తాయని అన్నారు. మంచి సంబంధాలు దొరికే అవకాశం ఇక్కడ దొరుకుతుందని తెలిపారు, జిల్లాలు వేరైనా మన పిల్లల విద్య, ఉద్యోగాల్లో స్థిరపడ్డ వారు మన ముందుకు తీసుకురావడం అఖిలభారత సగర మహాసభ గొప్ప విషయమని తెలిపారు

## కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 02

మునుగోడు నియోజకవర్గం లోని ప్రజలు ఏ ఒక్కరూ కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టినట్టు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. జనవరిలో మొదలైన ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ నియోజకవర్గంలోని చౌటుప్పల్ లో ఆదివారం నిర్వహించారు. మొదటి, రెండో విడత ఉచిత కంటి వైద్య శిబిరాలను మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించారు. మూడవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మున్సిపాలిటీలో నాలుగవ కంటి వైద్య శిబిరం నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. ఐదవ కంటి వైద్య శిబిరం మర్రిగూడ మండలం కేంద్రంలో ఆరవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో, ఏడవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గట్టుప్పల్ మండల కేంద్రంలో, 8వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నారాయణపూర్ మండల కేంద్రంలో, 9వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించారు. ఈ తొమ్మిది ఉచిత కంటి వైద్య శిబిరాలలో 6618 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1330 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి పరీక్ష ఆపరేషన్లు పూర్తి చేయించారు. ఆదివారం 10వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం లక్కారం ప్రైవేటు పాఠశాలలో జ్యోతి ప్రజ్వల చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి మునుగోడు ఎమ్మెల్యే నివాళులర్పించి ప్రారంభించారు. ఆరు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు. అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చిన వారికి స్వయంగా భోజనం వడ్డించారు. కండ్లు చూపించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తోంది. ఈ పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడానికి స్థానిక నాయకులు గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్కు సెలెక్ట్ అయిన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించడానికి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# రెడ్డి శ్రీనివాసరావుకు డాక్టరేట్ ప్రధానం

కాప్రా, వార్త మిర్రర్, నవంబర్ 2 :సామాజిక సేవా విశేషమైన కృషి చేస్తున్న రెడ్డి శ్రీనివాస్ రావు కు మలేసియాకు చెందిన మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం ఎల్బీనగర్లోని ఒక హొటల్ లో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వైఎస్ ఛాన్సలర్ జయంతి ప్రసాద బాబు చేతులు మీదుగా శ్రీనివాసరావు డాక్టరేట్ అందుకున్నారు. ఖమ్మం జిల్లాలోని మారుమూల గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో పుట్టిన శ్రీనివాస్ రావు ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వచ్చి తొలిదశలో విద్యార్థి ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారు. అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల వైపు మొగ్గు చూపి రాష్ట్ర వ్యాప్తంగా తనదైన పాత్ర పోషించారు. ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్లో చేరి పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు, ఇతర సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలిండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ లో చేరి 15 ఏళ్ల పాటు హైదరాబాద్ జంట నగరాల అధ్యక్షులుగా ఉండి, బడుగుల హక్కుల కోసం పోరాడారు. ఆయన చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తించి మాస్ట్రో యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ కవిత , డాక్టర్ ఏవీ ఆచార్య పాల్గొన్నారు.



# కేవలం 13 రోజుల్లోనే భారీగా తగ్గిన బంగారం ధర.. వెండి ఎంత తగ్గిందో తెలుసా?

ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా దిగి వస్తున్నాయి. అయితే గత 13 రోజులుగా ధరలను పరిశీలిస్తే భారీగా తగ్గుముఖం పడుతున్నాయి.. బంగారం, వెండి ధరల పెరుగుదల వినియోగదారులకు పెద్ద షాక్ ఇస్తోంది. అయితే ప్రస్తుతం దిగి వస్తోంది. నిన్నటితో పోలిస్తే తులం బంగారంపై రూ.280 తగ్గుముఖం పట్టింది. గతంలో తులం బంగారం ధర రూ.1 లక్ష 32 వేలు దాటింది. ఇక వెండి ధర కిలోకు రెండు లక్షల చేరువులోకి వెళ్లింది. ప్రస్తుతం ఇది కూడా భారీగానే దిగి వస్తోంది. కానీ గత 13 రోజుల్లో రెండు లోహాలలో గరిష్ట తగ్గుదల నమోదైంది. ఈరోజు ఉదయం సెషన్‌లో గుడ్‌రిటర్న్ ప్రకారం.. వెండి ధర రూ. 1 లక్ష 52 వేల, బంగారం ధర 10 గ్రాములకు రూ. 1 లక్ష 23 వేల వరకు ఉంది. గత 13 రోజుల్లో, వెండి 25 వేలకు పైగా, బంగారం రూ. 10 వేల వరకు తగ్గివంది. ఇది కూడా చదవండి: %హెష్ట్రశీశ్రీ ఎశీశ్రీఅఝఎం%: విద్యార్థులకు గుడ్‌న్యూస్.. నవంబర్ మొదటి వారంలో భారీగా సెలవులుఇక ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (%×దీజీూ%) ప్రకారం, బంగారం, వెండి తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల అక్టోబర్ 31న, 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,19,620, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,09,570. 18 క్యారెట్ల బంగారం ఇప్పుడు రూ.89,710. ఉంది. నవంబర్ 1న తులం ధర రూ.1లక్షా 23 వరకు ఉంది. ఫ్యూచర్స్ మార్కెట్, అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం మరియు వెండిపై పన్ను లేదా సుంకం లేదు. అయితే, సుంకాలు, పన్నులు బులియన్ మార్కెట్‌లో చేర్చనందున ధరల్లో తేడా ఉండవచ్చు.బంగారం ధర ఎందుకు తగ్గింది?ధంతేరస్, దీపావళి వంటి పండుగల సమయంలో బంగారం, వెండి డిమాండ్ తగ్గింది. కొనుగోలుదారులు పెట్టుబడులు ఉపసంహరించుకోవడం బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపింది. లాభాల స్వీకరణ కూడా అమ్మకాలు పెరగడానికి దారితీసింది. రిలేటివ్ స్ట్రెంత్ ఇండెక్స్ (%=ూ×%) వంటి సాంకేతిక సూచికల ప్రకారం.. ట్రెండ్ ఫాలోవర్లు, డీలర్లు పెద్ద మొత్తంలో బంగారం, వెండిని విక్రయించడం ద్వారా డబ్బు సంపాదించారు. ఫలితంగా, రెండు లోహాల ధరలు పడిపోయాయి. భౌగోళిక రాజకీయ పరిణామాలు సడలించాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కాకుండా, ప్రపంచంలో శాంతి నెలకొని ఉంది. ఇది బంగారం డిమాండ్‌ను ప్రభావితం చేసింది. బంగారంలో పెట్టుబడి సురక్షితమైనదిగా పరిగణిస్తారు. ఆర్థిక సంక్షోభాల సమయంలో బంగారం విలువ పెరుగుతోంది.ఇది కూడా చదవండి: మళ్లీ అదే జోరు.. తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంతంటే..ఈ సంవత్సరం ధరలు ఎంత పెరిగాయి? ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం ధర రూ.43,091 పెరిగింది. డిసెంబర్ 31, 2024న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,162గా ఉంది. అక్టోబర్ 31 నాటికి 10 గ్రాములకు రూ.1,23,000 వరకు చేరింది. వెండి ధర రూ.59,583 పెరిగింది. డిసెంబర్ 31, 2024న ఒక కిలో వెండి ధర రూ.86,017గా ఉంది. ఇప్పుడు ఈ ధర కిలోకు రూ.1,50,000 వరకు ఉంది. ఇక గత 13 రోజుల్లో అంటే అక్టోబర్ 31 వరకరు వెండి 25 వేలకు పైగా, బంగారం రూ.10,246 తగ్గాయి. కేవలం 13 రోజుల్లోనే భారీగా తగ్గిన బంగారం ధర.. వెండి ఎంత తగ్గిందో తెలుసా? ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా దిగి వస్తున్నాయి. అయితే గత 13 రోజులుగా ధరలను పరిశీలిస్తే భారీగా తగ్గుముఖం పడుతున్నాయి..బంగారం, వెండి ధరల పెరుగుదల వినియోగదారులకు పెద్ద షాక్ ఇస్తోంది. అయితే ప్రస్తుతం దిగి వస్తోంది. నిన్నటితో పోలిస్తే తులం బంగారంపై రూ.280 తగ్గుముఖం పట్టింది. గతంలో తులం బంగారం ధర రూ.1 లక్ష 32 వేలు దాటింది. ఇక వెండి ధర కిలోకు రెండు లక్షల చేరువులోకి వెళ్లింది. ప్రస్తుతం ఇది కూడా భారీగానే దిగి వస్తోంది. కానీ గత 13 రోజుల్లో రెండు లోహాలలో గరిష్ట తగ్గుదల నమోదైంది. ఈరోజు ఉదయం సెషన్‌లో గుడ్‌రిటర్న్ ప్రకారం.. వెండి ధర రూ. 1 లక్ష 52 వేల, బంగారం ధర 10 గ్రాములకు రూ. 1 లక్ష 23 వేల వరకు ఉంది. గత 13 రోజుల్లో, వెండి 25 వేలకు పైగా, బంగారం రూ. 10 వేల వరకు తగ్గివంది.ఇది కూడా చదవండి: %హెష్ట్రశీశ్రీ ఎశీశ్రీఅఝఎం%: విద్యార్థులకు గుడ్‌న్యూస్.. నవంబర్ మొదటి వారంలో భారీగా సెలవులుఇక ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (%×దీజీూ%) ప్రకారం, బంగారం, వెండి తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల అక్టోబర్ 31న, 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,19,620, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,09,570. 18 క్యారెట్ల బంగారం ఇప్పుడు రూ.89,710. ఉంది. నవంబర్ 1న తులం ధర రూ.1లక్షా 23 వరకు ఉంది. ఫ్యూచర్స్ మార్కెట్, అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం మరియు వెండిపై పన్ను లేదా సుంకం లేదు. అయితే, సుంకాలు, పన్నులు బులియన్ మార్కెట్‌లో చేర్చనందున ధరల్లో తేడా ఉండవచ్చు.బంగారం ధర ఎందుకు తగ్గింది?ధంతేరస్, దీపావళి వంటి పండుగల సమయంలో బంగారం, వెండి డిమాండ్ తగ్గింది. కొనుగోలుదారులు పెట్టుబడులు ఉపసంహరించుకోవడం బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపింది. లాభాల స్వీకరణ కూడా అమ్మకాలు పెరగడానికి దారితీసింది. రిలేటివ్ స్ట్రెంత్ ఇండెక్స్ (%=ూ×%) వంటి సాంకేతిక సూచికల ప్రకారం.. ట్రెండ్ ఫాలోవర్లు, డీలర్లు పెద్ద మొత్తంలో బంగారం, వెండిని విక్రయించడం ద్వారా డబ్బు సంపాదించారు. ఫలితంగా, రెండు లోహాల ధరలు పడిపోయాయి. భౌగోళిక రాజకీయ పరిణామాలు సడలించాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కాకుండా,



ప్రపంచంలో శాంతి నెలకొని ఉంది. ఇది బంగారం డిమాండ్‌ను ప్రభావితం చేసింది. బంగారంలో పెట్టుబడి సురక్షితమైనదిగా పరిగణిస్తారు. ఆర్థిక సంక్షోభాల సమయంలో బంగారం విలువ పెరుగుతోంది.ఇది కూడా చదవండి: %+శీశ్రీస ్రాతీఅషెవ ఎశీఝఎ%: మళ్లీ అదే జోరు.. తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంతంటే..ఈ సంవత్సరం ధరలు ఎంత పెరిగాయి?ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం ధర రూ.43,091 పెరిగింది. డిసెంబర్ 31, 2024న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,162గా ఉంది. అక్టోబర్ 31 నాటికి 10 గ్రాములకు రూ.1,23,000 వరకు చేరింది. వెండి ధర రూ.59,583 పెరిగింది. డిసెంబర్ 31, 2024న ఒక కిలో వెండి ధర రూ.86,017గా ఉంది. ఇప్పుడు ఈ ధర కిలోకు రూ.1,50,000 వరకు ఉంది. ఇక గత 13 రోజుల్లో అంటే అక్టోబర్ 31 వరకరు వెండి 25 వేలకు పైగా, బంగారం రూ.10,246 తగ్గాయి. కేవలం 13 రోజుల్లోనే భారీగా తగ్గిన బంగారం ధర.. వెండి ఎంత తగ్గిందో తెలుసా?ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా దిగి వస్తున్నాయి. అయితే గత 13 రోజులుగా ధరలను పరిశీలిస్తే భారీగా తగ్గుముఖం పడుతున్నాయి.. కేవలం 13 రోజుల్లోనే భారీగా తగ్గిన బంగారం ధర.. వెండి ఎంత తగ్గిందో తెలుసా?బంగారం, వెండి ధరల పెరుగుదల వినియోగదారులకు పెద్ద షాక్ ఇస్తోంది. అయితే ప్రస్తుతం దిగి వస్తోంది. నిన్నటితో పోలిస్తే తులం బంగారంపై రూ.280 తగ్గుముఖం పట్టింది. గతంలో తులం బంగారం ధర రూ.1 లక్ష 32 వేలు దాటింది. ఇక వెండి ధర కిలోకు రెండు లక్షల చేరువులోకి వెళ్లింది. ప్రస్తుతం ఇది కూడా భారీగానే దిగి వస్తోంది. కానీ గత 13 రోజుల్లో రెండు లోహాలలో గరిష్ట తగ్గుదల నమోదైంది. ఈరోజు ఉదయం సెషన్‌లో గుడ్‌రిటర్న్ ప్రకారం.. వెండి ధర రూ. 1 లక్ష 52 వేల, బంగారం ధర 10 గ్రాములకు రూ. 1 లక్ష 23 వేల వరకు ఉంది. గత 13 రోజుల్లో, వెండి 25 వేలకు పైగా, బంగారం రూ. 10 వేల వరకు తగ్గివందిఇది కూడా చదవండి: విద్యార్థులకు గుడ్‌న్యూస్.. నవంబర్ మొదటి వారంలో భారీగా సెలవులుఇక ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకారం, బంగారం,